# తుఫాన్ బాధితులకు రూ. 3.60 లక్షల విరాళం

**వేంపల్లె:** ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు, అధ్యాపకులు విశాఖ హుద్ హుద్ తుఫాన్ బాధితులకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. పాకెట్ మనీ కోసం ఉంచుకున్న విద్యార్థుల డబ్బును, ఆటల పోటీల ద్వారా సేకరించిన డబ్బుతో పాటు అధ్యాపకులు విరాళంగా ఇచ్చిన మొత్తం రూ.3,60,102 డీడీని ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపాలని ట్రిపుల్‌ఐటీ ప్లేస్‌మెంట్ అధికారులు లక్ష్మణ్‌నాయక్, రూపత్‌కుమార్‌లకు అందజేశారు. ఆర్జీయూకేటి వైస్ చాన్సలర్ ద్వారా ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రశేఖర్, నాగప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



తుఫాన్ బాధితులకు రూ.3.60 లక్షలు అందిస్తున్న విద్యార్థులు